# నిత్య జీవం అనే స్వాస్థ్యము

## The Inheritance of Eternal Life

**ఉద్దేశము** : మనం జీవాన్ని స్వతంత్రించుకొన్న తరువాత దేవుని ఎదుట మన పక్షమున నిలుచు విజ్ఞాపనకర్తగా యేసు అవసరం మనకు ఉండబోదు అనే వాస్తవాన్నిబట్టి, క్రీస్తునందు ఈనాడు మనం కలిగి వున్న జీవానికి, తీర్పులో మనం స్వతంత్రించుకోబోయే జీవానికి మధ్య గల ఒక వ్యత్యాసం అర్థం కాగలదని చూపించుట.

## ఉపోద్ఘాతము

*ఇరకు ద్వారమున ప్రవేశించుడి నాశనమునకు పోవు ద్వారము వెడల్పును, ఆ దారి విశాలమునైయున్నది, దాని ద్వారా ప్రవేశించువారు అనేకులు, జీవము నకు పోవు ద్వారము ఇరుకును ఆ దారి సంకుచితమునై యున్నది, దాని కనుగొనువారు కొందరే.* *మత్తయి 7:13, 14*

యేసు మాట్లాడుచున్న ఈ జీవము జోయే (ZOE) అను గ్రీకు పదములో సంకేతముగా తెలుపబడినది. విశ్వాసులైన క్రైస్తవులు తీర్పులో దేవుని రాజ్యమును ఎట్లు స్వతంత్రించుకొందురో మనము నేర్చుకొనియుంటిమి. దేవుని రాజ్యము లేక పరలోకము ఒక సమాజమును కలిగియున్నది. ఆ సమాజ జీవనమే జోయే(ZOE) జీవమును కనుగొనుట కంటె మించిన దానిని క్రైస్తవులుగా మనము ఎట్లు చేయగలమో ఈ పాఠములో నేర్చుకొని దేవుని రాజ్యములోని నిత్య జీవమును ఎట్లు స్వతంత్రించు కొనగలమో మనము అర్థము చేసికొందుము.

నిత్య జీవము అనగా ప్రస్తుతము మనముండిన రీతిగా కొనసాగుట కాదు. అంతే కాదు. మన ఆంతర్య పురుషుడు నిత్యము ఉండుట కాదు. యుక్తవయస్కులైన ప్రతీ క్రైస్తవునికి తీర్పులో "స్వభావము నందు" కొంత మార్పు సంభవించును. దేవుని యెదుట యేసు మన కొరకు ఉత్తర వాదిగా అవసరము లేనంతగా ఈ మార్పులు సంభవించును. మనము నిత్య జీవమును స్వతంత్రించుకొన్నప్పుడు విశ్వాసులైన క్రైస్తవులైన మనకు తీర్పులో ఈ మార్పులు ఎట్లు సంభవించునో ఈ పాఠములో నేర్చుకొందుము. కొంచెము కాలము మనము శ్రమపడిన పిమ్మట పూర్ణులుగా చేయబడి, స్థిరపరచబడి, బలపరచబడుదుమని అపొస్తలుడైన పేతురు చెప్పెను. తీర్పులో మనము పొందబోవు బహుమానములో ఇవి కొన్ని అయినట్లైతే, నిత్య జీవమును స్వతంత్రించుకొనుట అంటే ఏమిటో దానికి ఇది వివరణయై యున్నది.

*తన నిత్యమహిమకు క్రీస్తునందు మిమ్మును పిలిచిన సర్వకృపానిధి యగుదేవుడు, కొంచెము కాలము మీరు శ్రమపడిన పిమ్మట. తానే మిమ్మును పూర్ణులనుగాచేసి స్థిరపరచి బలపరచును.*

*1 పేతురు 5:10*

ఈ వరుసలోని పాఠములను మరొకసారి పునః పరిశీలన చేయడం ఇక్కడ సహాయకరముగా ఉండవచ్చు: మొదటి భాగము, మూడవ పాఠము; నాల్గవ భాగము, ఆరవ పాఠము; ఐదవ భాగము, పన్నెండవ పాఠము.

## పాఠము

*యేసు వారితో ఇట్లనెను -(ప్రపంచ) పునర్జననమందు మనుష్య కుమారుడు తన మహిమగల సింహాసనముమీద ఆసీనుడై యుండు నపుడు నన్ను వెంబడించిన మీరును పండ్రెండు సింహాసనముల మీద ఆసీనులై ఇశ్రాయేలు పండ్రెండు గోత్రములవారికి తీర్పు తీర్చుదురు. నా నామము నిమిత్తము అన్నదమ్ములనైనను అక్క చెల్లెండ్రనైనను తండ్రినైనను తల్లినైనను పిల్లలనైనను భూములనైనను ఇండ్లనైనను విడిచి పెట్టిన ప్రతివాడును నూరురెట్లు పొందును ఇదిగాక నిత్యజీవమును స్వతంత్రించుకొనును.* *మత్తయి 19:28,29*

*శోధన సహించువాడు ధన్యుడు అతడు శోధనకు నిలిచినవాడై ప్రభువు తన్ను ప్రేమించువారికి వాగ్దానము చేసిన జీవ కిరీటము పొందును.* *యాకోబు 1:12*

నిత్యజీవము అను మన స్వాస్థ్యము లేక మన జీవ కిరీటమును నిర్వచించుటకు బైబిలులో జోయే అను గ్రీకు పదముచే సాంకేతిక రూపముగా తెలియజేయబడిన జీవమును గూర్చి స్పష్టమైన అవగాహనము కలిగియున్నట్లు మనము తప్పక నిశ్చయము చేసుకొనవలెను. దేవుడు నిత్య సూకే (ప్రాణము) ను అనుగ్రహించుచున్నాడని అగుపించునట్లుగా క్రైస్తవ బోధకులు, సువార్తికులు కొన్ని మారులు నిత్య జోయే (ZOE) ను వివరించుటకు ప్రయత్నించుదురు. మరియొక విధముగా చెప్పవలెననిన, మన మిప్పుడు కలిగియున్నదానినే ఒక నూతన దేహములో నిత్యము కలిగియుందు మని నొక్కి చెప్పుచున్నారు. ఇది అసత్యము మాత్రమే గాక నిత్య జీవము అను మన స్వాస్థ్యమును మనము పొందునప్పుడు మనమేమి కలిగియుందుమో దానిని గూర్చిన అవగాహననుండి దూరముగా మనలను నడిపించు విధానమైయున్నది.

దురదృష్టవశాత్తు సాధారణముగా మనము జోయే కంటే సూకె (ప్రాణము)కే శృతి కలుపు చుందుము. కావున మనము నిత్య ప్రాణము కొరకు నిరీక్షించ ప్రాధాన్యత చూపుచుందుము. ఈ యుగము తర్వాత అంతమైపోవు భౌతిక జీవితమును దేవుడు అనుగ్రహించుట లేదు. అయినప్పటికిని చాలా మంది విజ్ఞాన శాస్త్రజ్ఞులు దాని కొరకు శ్రద్ధగా వెదుకుచున్నారు మరియు కొన్ని మతములు భౌతిక జీవితపు ముగింపు ఒక వెయ్యి సంవత్సరముల కాలము మట్టుకే అయినను దానినే బోధించుచున్నారు. నిత్య జీవమును యీరీతిగా మనము అర్థము చేసికొనరాదు. మనము స్వతంత్రించు కొనబోవు జీవము, యేసు యీ లోకమునకు రాకపూర్వము కలిగియున్నట్టిదియే. భూమి మీద నుండగా ఆయన స్పష్టముగా ఉదాహరణగా కనబరుచునదియు, ఆయన యిప్పుడు కలిగియుండునదియునైన జీవము జాబితాలోనికి వచ్చును. అది నిత్యమైనదే, అయినను

"మనుష్యులకు వెలుగుగా" నుండిన ఆయన స్వభావము కూడనైయున్నది (యోహాను 1:4). దీనియందు మనము అర్థముచేసుకొనునదేమనగా, యేసు, నెరవేర్చుటకు మానవాళికి సాధ్యమైన అనేక రంగములలో తన ప్రావీణ్యతను కనపరుచుటకు వచ్చియుండలేదు. (He came to show us the very quality of life in God's kingdom, the same life which the faithful Christians will inherit). ఆయన ప్రాణము సూకే యొక్క నాణ్యత జీవము (ZOE) అని ఆయన చూపించెను. ఈ సమయమందు యీ పాఠ్య క్రమమునందలి యీ క్రింది పాఠములు పునఃస్మరణ చేసికొనుటకు ఉపయోగకరముగా నుండును. మొదటి భాగము మూడవ పాఠమైన "నిత్య జీవమును గూర్చిన సత్యము" నాల్గవ భాగములో ఆరవ పాఠమైన "యేసు మన జీవ నియమము" మరియు అయిదవ భాగములో పన్నెండవ పాఠమైన "జీవనియమము" చదువుము.

మనపాఠమునకు మనము వెళ్ళుచుండగా "నిత్య" అను పదమును నిర్వచింప గోరక జోయే అను పదము నుండి తర్జుమా చేయబడిన జీవమును మాత్రమే నిర్వ చించుదుమని మనము జ్ఞాపకము చేసికొనవలసియున్నది. మనము జ్ఞాపకము చేసికొన వలసినదేమనగా "నిత్య" అను పదము ఎయినోయిన్ అను గ్రీకు పదము నుండి తర్జుమా చేయబడినది. దాని భావమేమనగా యుగాంతము వరకు నిలుచుట. అది ఏ యుగము తరువాతనైనను ఉండునట్టిది. అది యుగములన్నింటావుండునని చెప్పుటకు తప్ప జోయే అను మాటను అర్థము చేసికొనుటలో అది మనకు తోడ్పడదు. మనప్రశ్న ఏదనగా జీవమును స్వతంత్రించుకొనునపుడు మనమేమి కలిగియుందుము? నిత్య జీవములోని జీవమును గూర్చిన సరియైన భావము మనము పొందుటకు యీ క్రింది లేఖనములో ప్రాణము మరియు జీవము అను గ్రీకు పదములను యేసు ఎట్లు ప్రయోగించెనో జ్ఞాపకము చేసికొందము.

> *దొంగ దొంగతనమును హత్యను నాశనమును చేయుటకు వచ్చును గాని మరి దేనికిని రాడు గొఱ్ఱెలకు జీవము కలుగుటకును అది సమృద్ధిగా కలుగుటకును నేను వచ్చితినని మీతో నిశ్చయముగా చెప్పుచున్నాను. నేను గొఱ్ఱెలకు మంచి కాపరిని మంచి కాపరి గొఱ్ఱెల కొరకు తన ప్రాణము పెట్టును.* యోహాను 10:10, 11

సాధారణంగా చెప్పవలెననిన సూకే అనునది వ్యక్తిగత ప్రాణము, జీవించు ప్రాణము. అయితే జోయే అనునది ఈ ప్రాణము యొక్క జీవము. జోయే అనునది నియమము లాంటి జీవముగా, సంపూర్ణ భావములోని జీవముగా దేవుడు కలిగియున్న జీవముగా వాడబడియున్నది. మనము క్రైస్తవులమైనపుడు ఆత్మీయమరణములో నుండి జోయే అను జీవములోనికి దాటియున్నాము (యోహాను 5:24). ఆత్మీయ మరణములో నుండి జీవములోనికి మనుష్యులు దాటుటకు నూతన జన్మ అను వాస్తవము అవసరమైనది. ఈ అద్భుతాన్ని (రోమా. 6:6-11)లో పౌలు వివరించి యుండినట్లుగా బైబిలు బోధకులు, సువార్తికుల వలన వివరించబడును.

"మనము సహోదరులను ప్రేమించుచున్నాము గనుక మరణములో నుండి జీవములోనికి దాటియున్నామని యెరుగుదుము. ప్రేమ లేనివాడు మరణమందు నిలిచియున్నాడు" అని యోహాను చెప్పెను (1 యోహాను 3:14). ప్రేమ అనునది దేవుని రాజ్యములోని వ్యక్తుల యొక్క శ్రేష్ఠమైన తరహాకు చక్కటి ఉదాహరణ దేవుడు ప్రేమయై యున్నాడు, ప్రేమించువారు దేవునిని ఎరుగుదురు (1 యోహాను 4:8). దేవుని ఎరిగినవారు నిత్య జీవమును కలిగియున్నారు (1 యోహాను 17:3; 1 యోహాను 5:20). మన మనస్సులోను హృదయములోను జీవ నియమము వ్రాయబడి యున్నది. తత్ఫలితముగా క్రీస్తు స్వరూపములోనికి మనము మార్చబడుచున్నాము (హెబ్రీ. 10:16, 17; రోమా. 8:29).

ఆత్మీయ మరణమనునది వ్యక్తుల మధ్య నున్న హీన స్థాయి సంబంధమైయున్నది. మరణమందు నిలిచియుండు వారు ప్రేమను కలిగియుండలేరు. వారు యితరులను ద్వేషింతురు. క్రీస్తునందున్న జీవ నియమమును, వారు అనుసరించరు (రోమా. 8:2) వారు పాపులు. ఏలయనగా వారు జీవ నియమమునకు తమ్మును తాము లోబరచుకొన లేదు (1 యోహాను 3:4) లోకములో ఉన్నప్రజలు మరణనియమమును అను సరింతురు అదే విషయమును పౌలు కొలస్సయులలోని సంఘము వారు తమ నూతన జన్మకు పూర్వము వాటిని అనుసరించిరని వివరించెను.

> *కావున భూమిమీదనున్న మీ అవయవములను, అనగా జారత్వమును, అపవిత్రతను, కామాతురతను, దురాశను, విగ్రహారాధనయైన ధనాపేక్షను చంపి వేయుడి. వాటివలన దేవుని ఉగ్రత అవిధేయుల మీదకి వచ్చును, పూర్వము వారి మధ్య జీవించినప్పుడు మీరును వీటిని అనుసరించి నడుచుకొంటిరి.*
> *కొలొస్స. 3:5-7*

ఈ కొలస్సయ క్రైస్తవులు తిరిగి జన్మించియుండినందున "పౌలు మీరు మృతిపొందితిరి, మీ జీవము క్రీస్తుతోకూడ దాచబడినద"ని చెప్పెను (కొలస్సీ. 3:3), నూతనజన్మలో సంభవించుటకు దేవుడు జరిగించు శక్తివంతమైనక్రియ యిదే. ఇప్పటి కాలములో క్రైస్తవులు మరణములోనుండి క్రీస్తునందున్న జీవము లోనికి దాటుట యిట్లే. ఒక శక్తివంతమైన క్రియ సంభవించుటకు దేవుని శక్తి పనిచేయు మరియొక సమయమును, స్థలమును ఉండును. విశ్వాసులైన క్రైస్తవులమైన మనయొక్క భౌతిక మరణము, మరియు మనయొక్క స్వాస్థ్యముతో తీర్పునుండి "బయలువెళ్ళ నప్పటికిని మధ్య కాలములో అది బయలుపరచబడును. అయితే యిప్పుడు కొలస్సయులకు పౌలు వ్రాసిన సందేశము కొనసాగించి యీ ఆలోచనను తరువాత వెదకుదము. "*మనకు జీవమైయున్న క్రీస్తు ప్రత్యక్షమైనప్పుడు మీరును ఆయనతో కూడ మహిమ యందు ప్రత్యక్షపరచబడుదురు."కొలొస్స. 3:4*

యేసుతో పాటు మనము మహిమలో ప్రత్యక్ష పరచబడినప్పటికి మనము నిత్యజీవమును, స్వతంత్రించుకొనియుందుము. ఆ సమయములో మనము ఏమి కలిగియుందుమో దానిని అర్థము చేసికొనుటకు యీ ప్రశ్నకు మనము జవాబు నీయవలసిన అవసరమున్నది (కొలొస్స.

3:3,4). మూడవ వచనములోని జీవమునకును నాల్గవ వచనములోని జీవమునకును మధ్యగల భేదమేమి?

మనము మన స్వాస్థ్యమును పొందిన తరువాత తండ్రియైన దేవుని ఎదుట మనకొరకు విజ్ఞాపనచేయువానిగా యేసును మనము కలిగియుండవలసిన అవసరము లేకపోవుటే ఒక భేదము అనునది స్పష్టము. మనకు యేసు అవసరము లేకుండిన యెడల పాపముచేయు ప్రస్తుత స్వభావమును కలిగియుండము. అయినను (evidently) మంచిచెడ్డల తెలివిని మనము కలిగియుందుము అనునది విశదమే. బహుశా యిప్పుడు మనము మరణములోనుండి జీవములోనికి దాటినను మన యాజకునిగా, పాపముల కొరకైన బలియాగముగ యేసు మనకు అవసరము. అందుకే మరణములోనుండి దాటి దేనిలోనికి ప్రవేశించితిమని యేసు యోహానులు చెప్పిరో ఆ జీవము యొక్క స్థితిని జీవమను దానముగా యీక్రింది లేఖనములో పౌలు వర్ణించెను.

> *మరణము ఒకని అపరాధమూలమున వచ్చినదై ఆ యొకని ద్వారానే యేలిన యెడల కృపాబాహుళ్యమును నీతిదానమును పొందువారు జీవము గలవారై, మరి నిశ్చయముగా యేసు క్రీస్తను ఒకని ద్వారానే యేలుదురు. కాబట్టి తీర్పు ఒక్క అపరాధమూలమున వచ్చినదై, మనుష్యుల కందరికిని శిక్షావిధి కలుగుటకు ఏలాగు కారణమాయెనో, ఆలాగే ఒక్క పుణ్య కార్యము వలన కృపా దానము మనుష్యుల కందరికిని జీవప్రదమైన నీతి విధింపబడుటకు కారణమాయెను.*
>
> *రోమా. 5:17, 18*

"నిత్య జీవమునుగూర్చిన నిరీక్షణకు మనము వారసులమై యున్నాము" అయితే మన స్వాస్థ్యమును మనము యింకను కలిగియుండలేదు. మనము కడుగబడి నందున దేవుని రాజ్యములో కుమారులుగా మేలులన్నింటిని అనుభవించుచున్నాము. ఇప్పుడు మనము పరిశుద్ధపరచబడి నీతిమంతులుగా తీర్చబడుచున్నాము (1 కొరింథీ. 6:11).

> *మనము నీతిని అనుసరించి చేసిన క్రియలమూలముగా కాక, తన కనికరము చొప్పుననే పునర్జన్మ సంబంధమైన స్నానము ద్వారాను, పరిశుద్ధాత్మ మనకు నూతన స్వభావము కలుగజేయుట ద్వారాను మనలను రక్షించెను. మనమాయన కృపవలన నీతిమంతులమని తీర్చబడి, నిత్యజీవమును గూర్చిన నిరీక్షణను బట్టి దానికి వారసుల మగుటకై ఆ పరిశుద్ధాత్మను మన రక్షకుడైన యేసుక్రీస్తు ద్వారా ఆయన మనమీద సమృద్ధిగా కుమ్మరించెను . తీతు 3:5-7.*

క్రీస్తునందు మనము యిపుడుకలిగియున్న జీవము ZOE వరముగా నీయబడిన జీవముగా వర్గీకరించబడియున్నది. ఏలయనగా మన శీలములో ఒక భాగముగా మనమింకను మరణ లక్షణములను కలిగియున్నాము. ఈ క్రిందిమరణ లక్షణములను విసర్జించుటకు కృషి చేయవలెనని కొలస్సయలోని పరిశుద్ధులకు పౌలు చెప్పెను.

> *ఇప్పుడైతే మీరు, కోపము, ఆగ్రహము, దుష్టత్వము, దూషణ, మీనోట బూతులు అను వీటినన్నిటిని విసర్జించుడి. ఒకనితో ఒకడు అబద్ధమాడకుడి కొలొస్స. 3:8,9*

ఈ క్రింది జీవపు లక్షణములను వారు ధరించుకొనవలెనని పౌలు వారికిచెప్పెను.

> *కాగా, దేవునిచేత ఏర్పరచబడినవారును పరిశుద్ధులును ప్రియులునైన వారికి తగినట్లు, మీరు జాలిగల మనస్సును, దయాళుత్వమును, వినయమును, సాత్వీకమును, దీర్ఘశాంతమును ధరించుకొనుడి. ఎవడైనను తనకు హానిచేసెనని యొకడనుకొని యెడల ఒకనినొకడు సహించుచు ఒకనినొకడు క్షమించుడి.*
>
> *కొలొస. 3:12-14*

మరణమంతయు విసర్జింపబడుట గాని, జీవమంతయు ధరించుకొనుట గాని మనలో సంభవింపలేదని యీ సమయములో మనలో ఎక్కువమంది అంగీక రింతుము. కావున మరణములో నుండి జీవములోనికి దాటుటకు జీవప్రదమైన నీతి విధింపబడవలెను. జీవప్రదమైన నీతి ఆరోపింపబడుటకు నీతివిధించువాడు అవశ్యకము. యేసు నిర్వహించుచున్న ప్రస్తుత పాత్రలలో యిది యొకటి (రోమా. 3:24-26). తీర్పు తరువాత నీతి విధించువానిగా యేసు మనకు అవసరము లేకుండిన యెడల నీతివిధి కొరకైన అవసరతను తొలగించువేయునదెదో తీర్పులో సంభవింప వలసియున్నది. బహుశా మరణ లక్షణములనన్నింటిని అనగా కోపము, క్రోధము, ద్వేషము, మొదలగువాటిని మనము మరణించుటకు పూర్వము విసర్జింప సమర్థుల మైన యెడలనే అది సంభవించును. మరల, మనలో చాలా మందిమి ఆత్మీయ పెరుగుదలలో ఆ స్థాయికి చేరుకోలేమని అంగీకరింతుము. యేసు వలె అభివృద్ధి చెందు మన లక్ష్యమును మనము చేరుకొనునట్లు ఆత్మీయ జీవితములో పెరిగిన యెడల, మంచి చెడ్డల తెలివి కలిగియుండియు మన భౌతిక శరీరములతో పాపము లేకుండా జీవించుదుమని మనకు గ్రాహ్యమౌను. కావున నీతి విధించువానిగా యేసు యిక మనకు అవసరము లేకుండును. ఈ విధమైన ప్రాక్షేపణలోని న్యాయవిరుద్ధతను (absurdity) మనము ఎరుగుదుము. యేసు మాత్రమే భౌతిక శరీరములో మంచి చెడ్డల తెలివి కలిగియుండియు పాపము లేనివాడుగా ఉండెను.

యేసు మన బలిగా, ప్రధానయాజకుడుగా అవసరము లేకుండుటకు తీర్పులో ఏమి సంభవించును? ఈ ప్రశ్నలకు జవాబులను మనము కలిగియున్న యెడల ముందు అడిగినట్టి 'క్రీస్తునందు క్రైస్తవులమైన మనము యిప్పుడు కలిగియున్న జీవమునకును, నిత్యజీవమును స్వతంత్రించుకొనిన తర్వాత మనము కలిగియుండు జీవమునకు మధ్యగల భేదమేమి"? అను ప్రశ్నకు జవాబు కలిగియుండగలము. తీర్పులో గృహనిర్వాహకత్వము కొరకైనదియు, యింతకు మునుపే మనము నేర్చు కొనినదియునైన OA+T=G అను సూత్రము ప్రకారము దేవుడు మనకు బహుమానములు లేక శిక్షలు యిచ్చినప్పుడు ఆయన శక్తి బయలుపరచబడును. మన క్రియలను బట్టి మనకు ఫలము అనుగ్రహింపబడునని యీ క్రింది లేఖనమును బట్టి మనము నేర్చుకొనగలము.

*ఎందుకనగా తాను జరిగించిన క్రియలచొప్పున, అవి మంచివైనను సరే చెడ్డవైనను సరే, దేహముతో జరిగించిన వాటి ఫలమును ప్రతివాడును పొందునట్లు మనమంద రమును క్రీస్తు న్యాయపీఠము ఎదుట ప్రత్యక్షము కావలయును. 2 కొరింథీ. 5:10*

మనక్రియల చొప్పున దేవుడు మనకు ప్రతిఫలమిచ్చునని యీ క్రిందిలేఖనములో పౌలు చెప్పుచున్నాడు. ప్రతిఫలము అనుమాట గ్రీకు పదమైన అపొడిడొమి (APODI DOMI) అను దాని నుండి తర్జుమా చేయబడినది దాని అర్థమేమనగా యిచ్చివేయుట లేక తిరిగి యిచ్చివేయుట.

*ఆయన ప్రతివానికి వాని వాని క్రియల చొప్పున ప్రతిఫలమిచ్చును. సత్క్రియను ఓపికగా చేయుచు, మహిమను ఘనతను అక్షయతను వెదకువారికి నిత్యజీవమునిచ్చును. రోమా. 2:6, 7*

అక్షయత అను మన లక్ష్యమును, ఎట్లు సాధించగలమో భౌతిక మరణము ఒక ఆశీర్వాదమను పాఠములో మనము చూచియుంటిమి. యేసు వచ్చునపుడు గాని భౌతిక మరణము పునరుత్థానము లేక మార్పుచెందుట అను వాటి ద్వారా మన శరీరములలో మార్పు మనకు సంభవించును. పైన వ్రాయబడిన యితరమైన రెండు లక్ష్యములను కూడా మనమిపవిడు ఆలోచించుదము. డాక్సా (DOXA) అను గ్రీకు పదము నుండి మహిమ అను మాట తర్జుమా చేయబడినది. దాని భావమేమనగా మంచి అభిప్రాయమును బట్టి కలిగిన ఘనత. టైమ్ (time) అను గ్రీకు పదము నుండి ఘనత అనుమాట తర్జుమా చేయబడినది. ప్రాథమికముగా విలువనిచ్చుట అని దాని భావము. దేవునినుండియు, యితర మనుష్యుల నుండియు మంచి అబి.ప్రాయమును సంపాదించుట మరియు వారికి విలువగా నుండుట అనునవి క్రైస్తవుని లక్ష్యములు. యేసుక్రీస్తు సారూప్యములోనికి మార్చబడుట ద్వారాను, ఆయన నడుచు కొనినట్లే మనమును నడుచుకొనుట ద్వారా, వాటిని మనము సాధించగలము (1 యోహాను 2:6).

ఇదంతయు మన యొక్క శీలము, వ్యక్తిత్వము, మరియు ప్రవర్తన అనువాటి అభివృద్ధికి సంబంధించినది. యేసును పోలిన నవీన స్వభావమును యిప్పుడు మనము ధరించుకొని యున్నాము. అయితే, యేసు వచ్చునప్పటికి లేక మనము మరణించునప్పటికి సంపూర్ణముగా, మన లక్ష్యమును మనము చేరియుండలేము. "దేవుడనుగ్రహించు మహిమను పొందలేక పోవు చున్నాము" (రోమా. 3:23). గనుక యిప్పటివలె తీర్పులో కూడ మనకు సహాయము అవసరము. మన యొక్క బహుమానము యేసు యొక్క సంపూర్ణతలోనికి మన శీలమును. మన వ్యక్తిత్వమును తెచ్చును. అట్లుకాని యెడల, ఒక రక్షకుడు మనకు ఎప్పుడునూ అవసరము గానే యుండును (ఎఫెసీ. 4:15). తీర్పు అనంతరము యేసు మనయొక్క రక్షకుడుగా ఉండ బోవుటలేదు. గాన "జీవ కిరీటమును పొందుట". అనగా సంపూర్ణముగా పెరిగిన ఆత్మీయ పరిపక్వత గల శీలమును, వ్యక్తిత్వమును దేవుడు ప్రతిఫలముగా మనకు నిచ్చుటయని అర్థము నీయ వలసియున్నది. మన మంచి క్రియలను బట్టి తీర్పులో దేవుడు మనకు ప్రతిఫలమునిచ్చుట యిట్లే.

పైనచెప్పబడిన దత్తాంశము (hypothesis) మనయొక్క జీవపు పున రుత్థానమును గూర్చి యేసు చెప్పిన మాటతో ఏకీభవించుచున్నది. "దీనికి ఆశ్చర్య పడకుడి ఒక కాలము వచ్చుచున్నది. ఆ కాలమున సమాధులలో నున్నవారందరూ ఆయన శబ్దము విని మేలు చేసినవారు జీవ పునరుత్థానమునకును కీడు చేసినవారు తీర్పు పునరుత్థానమునకును బయటికి వచ్చెదరదు" అని యేసు చెప్పెను (యోహాను 5:28,29). మన నూతన జన్మలో మనము యింతకు పూర్వమే మరణములోనుండి జీవములోనికి దాటియుండగా జీవపు పునరుత్థానమునకు బయటికి వచ్చెదమనగా అర్థమేమి? మన శీలములోనున్న మరణ లక్షణములు మనము పునరుత్థానము చెందినపుడు మనలో వుండబోవని అర్థమిచ్చుచున్నది. క్రీస్తునందిపుడు మనకు నీతి ఆరోపింపబడు అవసరతకు హేతువు ఈ మరణ లక్షణములేనని మనము తెలిసి కొందుము. ప్రేమ, సంతోషము, సమాధానము, దీర్ఘశాంతము. దయాళుత్వము, మంచి తనము, విశ్వాసము, సాత్వీకము, ఆశానిగ్రహము, అను జీవపు లక్షణములతో మాత్రమే పునరుత్థాన తీర్పులయందు మనము లేపబడిన యెడల తప్పక యిది మన వ్యక్తిత్వమును అభివృద్ధి చేసినట్లే. అప్పుడు మనకిక రక్షకుని అవసరత వుండదు. పరలోకములోని ఆ గొప్ప సమాజపు శ్రేష్ఠ జీవితమును మనము స్వంతంత్రించు కొనుటయను మాట భావమిదే.

మనము నిత్య జీవమును స్వతంత్రించుకొందుమని వ్యక్తిగతముగా క్రైస్తవులమైన మనకు యేసు ద్వారా వాగ్దానము అనుగ్రహింపబడినది. జోయే "జీవమును" మనకు సొంతముగా కావలెనని మనమెప్పుడు కోరినను మనకు బహుమానము అవసరము. మనము కలిగియున్న వాగ్దానమేమనగా మహిమ, ఘనత మరియు అక్షయత కొరకు మనము వెదికిన యెడల నిత్యజీవము మనకు ప్రతిఫలముగా అనుగ్రహింపబడును. దాని ఫలితమేమనగా మహిమ, ఘనత మరియు సమాధానము కలిగియుందుము (రోమా. 2:10). మరియొక విధముగా చెప్పవలెనినిన, మనము సాధింపవలసిన లక్ష్యముగా వేటిని కలిగియున్నామో వాటిని తీర్పులో పొందుదుము. ఈ క్రింది లేఖనములో పేతురు చేయుచున్న వాగ్దానము సరిగా అదే కావచ్చు.

*తన నిత్య మహిమకు క్రీస్తునందు మిమ్మును పిలిచిన సర్వకృపానిధి యగుదేవుడు, కొంచెము కాలము మీరు శ్రమపడిన పిమ్మట, **తానే మిమ్మును పూర్ణులనుగా చేసి స్థిరపరచి బలపరచును.***

*1 పేతురు 5:10*

మనయొక్క శీలము మరియు వ్యక్తిత్వములో దేవుడు మనలను సంపూర్ణులుగా చేసి, స్థిరపరచి, బలపరుచును, ఎలాంటివారముగా యిప్పుడు మనము వుండవలెనని ఎంతగా ఆశించుచున్నామో అలాంటి వ్యక్తులుగా వుండగలము. యేసు భూలోకములో వుండగా కనుపరచిన ఉన్నత శ్రేణి శీలము, మరియు వ్యక్తిత్వము కలిగియుండి యేసు వలెనుందుము. మనము క్రైస్తవులమైనప్పటికినీ,

మనవలెనే శీలములోను, వ్యక్తిత్వములోను లోపములు కలిగియున్న ప్రజలుగల సమాజములో నిత్యము నివసించుటకు మనలో ఎక్కువ మంది యిష్టపడము. సంఘసహవాసములో నున్న సమస్యలు మనకు తెలియును. అయితే మరణము వరకు విశ్వాసము కలిగియుండి జీవ కిరీటము పొందిన తర్వాత, జీవముతో నిండిన సాంస్కృతిక లక్షణములు కలిగిన పరలోకములోని రమ్యమైన సమాజములోనికి మనము అనుగుణముగా మలచ బడుదుము. నిత్య జీవమును మనము స్వతంత్రించుకొను విధానము యిదే. మన యొక్క మంచి క్రియలను బట్టి మనకు ప్రతిఫలము నిచ్చుటకు దేవుడు కనుపరచిన తన శక్తిని బట్టి యిది సంభవించును. మన యొక్క పునరుత్థానము, అంతిమ దత్త పుత్రత్వము మరియు స్వాస్థ్యమును గూర్చిన సంపూర్ణమైన ఒక యుగాంత దృక్పథము మనలను ప్రేమించిన వారి తర్వాత అత్యధిక విజయము పొందుటకు సహాయము చేయును (రోమా. 8:37).

> *ఇదిగో మీరు శోధింపబడునట్లు అపవాది మీలో కొందరిని చెరలో వేయింపబోవు చున్నాడు పదిదినములు శ్రమ కలుగును మరణమువరకు నమ్మకముగా ఉండుము. ప్రకటన 2:10*

## చర్చ కోసం ప్రశ్నలు

1. విశ్వాసులైన క్రైస్తవుల జీవితములయందు తీర్పులో ఎంతవరకూ మార్పు సంభవించును?
2. నిత్య జీవము అను స్వాస్థ్యము లేక జీవ కిరీటము కొరకు మంచి అభ్యర్థులు కాగోరినయెడల మన జీవితములో వుండలవలసిన పరిస్థితులేవి?
3. నిత్య ప్రాణములగుపించునంతగా నిత్య జీవము అను సాస్థ్యమును ఎట్లు మనము వర్ణించగలము?
4. మనము స్వతంత్రించుకొన బోవు జీవము ఏ తరహాకు చెందును?
5. జోయే, సూకే అను గ్రీకు మాటలను యేసు ఎట్లు వాడెను?
6. నశించిన వారికొరకు నూతనజన్మ సాధించునదేమి?
7. ఆత్మీయజీవము, మరణము అను వాటిని వివరింపుము?
8. విశ్వాసులైన క్రైస్తవులమైన మనమిపుడు కలిగియున్న జీవమునకును మనము స్వతంత్రించుకొనునట్టి ఆ జీవముకు భేదమేమిటి?
9. క్రైస్తవులకొరకైన "జీవప్రదమైననీతి ఆరోపింపబడుట"కు ఉద్దేశమేమిటి?
10. క్రైస్తవులిప్పుడు విసర్జించుచున్నవియు ధరించుకొనుచున్నవియు ఏమిటి?
11. మనము మరణించినప్పటికి పదో ప్రశ్నజవాబును మనము పూర్తిచేసి యుండమని ఎరిగిన యెడల "ఆరోపింపబడిన జీవప్రదమైన నీతి." తీర్పు అనంతరము మనకు అవసరము లేకుండుటకు తీర్పులో ఏమి సంభవించును?
12. తీర్పులో దేవుడిచ్చు బహుమానముల కొరకై ఆధారమేమి?
13. ఈ పాఠ్యోద్దేశ్యమునకు సంబంధించి (రోమా. 2:5-10) వివరింపుము?
14. మేలు చేసినవారు జీవపు పునరుత్థానమునకు బయటకు వచ్చెదరని యేసు చెప్పిన మాటలోని భావమేమి?
15. నిత్య జీవము అను స్వాస్థ్యమునకు సంబంధించి (1 పేతురు 5:10) వివరింపుము?
16. మన స్వాస్థ్యమును గూర్చిన స్పష్టమైన బైబిలు యుగాంత దృక్పథము యొక్క విలువ ఏది?